JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి । బుధవారం 26-11-2025
Medchal - Malkajgiri । Wednesday 26-11-2025
jayabherinews
సంపుటి : 02 । సంచిక : 180 । పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 180 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com





# ఇక పంచాయతీ సమరం

- తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల
- మూడు విడుతల్లో ఎన్నికలు
- మంగళవారం నుంచే అమలులోకి వచ్చిన ఎన్నికల కోడ్
- డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పంచాయతీ ఎన్నికలు
- 12,728 సర్పంచ్ స్థానాలు, 1,12,242 వార్డు స్థానాలకు ఎన్నికలు

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 25 :**

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. మూడు విడుతల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ప్రకటించారు. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల కోడ్ మంగళవారం నుంచే అమలులోకి వస్తుందని వెల్లడించారు. ఒక దశకు మరొక దశకు మధ్య రెండు, మూడురోజుల వ్యవధి ఉంటుందని తెలిపారు. 12,728 సర్పంచ్ స్థానాలు, 1,12,242 వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు.తొలి దశలో 4200 సర్పంచ్ స్థానాలు, 37,440 స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. తొలి దశ ఎన్నికల నామినేషన్లకు ఎల్లుండి నుంచే అవకాశం ఉంటుందన్నారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని పేర్కొన్నారు. పోలింగ్ అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచే ఓట్ల లెక్కింపు జరుగుతుందని చెప్పారు.

...మిగతాది 2 లో

# మున్సిపాలిటీలు జీహెచ్ఎంసీలో విలీనం



- జీహెచ్ఎంసీని విస్తరించేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం
- ఔటర్ రింగ్ చుట్టుపక్కల 27 మున్సిపాలిటీలు జీహెచ్ఎంసీలో విలీనం
- సోలార్ పవర్ తరహాలోనే పంప్డ్ స్టోరేజ్ పవర్ వినియోగం పెంపు
- రాష్ట్రానికి వచ్చే కొత్త పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షించేందుకు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ
- ఎన్టీపీసీ అధ్వర్యంలో చేపట్టాలని రామగుండం థర్మల్ పవర్ స్టేషన్‌లో కొత్త నిర్మాణాలు
- హైదరాబాద్‌లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ సిస్టమ్ ఏర్పాటు
- కేబినెట్ కీలక నిర్ణయాలు ఇవీ..!

**జయభేరి, హైదరాబాద్ :**

జీహెచ్ఎంసీని విస్తరించేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఔటర్ రింగ్ చుట్టుపక్కల ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీస్‌ను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం సుమారు నాలుగు గంటల పాటు వివిధ అంశాలపై చర్చించింది. ఈ సందర్భంగా పలు కీలక విషయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

1. హైదరాబాద్ తెలంగాణ కోర్ అర్బన్ ఏరియా పరిధిలో ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఔటర్ రింగ్ రోడ్ లోపల బయట, ఓఆర్ఆర్‌ను ఆనుకొని ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీస్ (మున్సిపాలిటీ, కార్పొరేషన్లను) జీహెచ్ఎంసీ లో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అందుకు అవసరమైన జీహెచ్ఎంసీ యాక్ట్, తెలంగాణ మున్సిపల్ యాక్ట్ లను సవరించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

**పెద్ద అంబర్‌పేట, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్ కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, తుక్కుగూడ, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, బోడుప్పల్, నిజాంపేట, ఫిర్జాదిగూడ, జవహర్‌నగర్ మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించారు.**

...మిగతాది 2 లో

# ఆదానీ, అంబానీలను దాటాలనుకున్నారు



**జయభేరి, హైదరాబాద్. నవంబర్ 25:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకే దెబ్బతో అదానీ, అంబానీలను దాటిపోవాలని చూస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పారిశ్రామిక వాడల భూములను విక్రయించి రూ. 4 లక్షల కోట్లకు పైగా భూకుంభకోణానికి పాల్పడాలని చూస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి తమ మునిమనవలు, వారి మునిమనవలు కూడా కూర్చుని తిన్నా తరగని ఆస్తిని వెనుకేసుకోవాలనే

...మిగతాది 2 లో



# అందుబాటులోకి ప్రభుత్వ అవేర్ యాప్

**జయభేరి, విజయవాడ నవంబర్ 25:**

వివిధ ప్రభుత్వ శాఖలు అందించే పౌర సేవలను మరింత మెరుగ్గా అందించాలని అధికారులకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ (RTG) కేంద్రంలో పలు అంశాలపై అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు సమర్థంగా ప్రజల్లోకి వెళ్లాలని సూచనలు జారీ చేశారు. సీఎం చంద్రబాబు

...మిగతాది 2 లో




# అభివృద్ధి చెందిన దేశంలా ఉండాలి

- అయోధ్యలో ధర్మధ్వజం

**జయభేరి, లక్నో, నవంబర్ 25:**

అయోధ్యలో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. శ్రీరామ జన్మభూమి ఆలయం శిఖరంపై ధర్మ ధ్వజం ఎగురవేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ పవిత్ర సందర్భంలో చేతులు జోడించి భగవాన్ రాముడికి నమస్కరించారు. వేద మంత్రాల పఠనం , అభిజిత్ ముహూర్తంలో జరిగిన ఈ ధ్వజారోహణం మొత్తం రామ నగరాన్ని ఉత్సవాల రంగుల్లో ముంచెత్తింది. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. శతాబ్దాల తర్వాత గాయం మానిపోతోందని అన్నారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ..అయోధ్య నగరం భారతదేశ సాంస్కృతిక చైతన్యానికి మరో గొప్ప ప్రదేశానికి సాక్ష్యంగా నిలుస్తోంది. శ్రీ రామ జన్మ భూమి ఆలయ శిఖర ధ్వజారోహణ ఉత్సవం ఈ క్షణం చాలా ప్రత్యేకమైనది, అద్భుతమైనది. ఈ ధర్మ ధ్వజం కేవలం ఒక జెండా మాత్రమే కాదు.. ఇది భారతీయ నాగరికత పునరుజ్జీవనానికి చిహ్నం. ఇది పోరాటం నుంచి సృష్టికి సంబంధించిన కథ, శతాబ్దాలుగా కొనసాగుతున్న కలల సాకార రూపం, సాధువుల తపస్సు సమాజ భాగస్వామ్యం యొక్క సార్థకమైన ఫలితం." అని అన్నారు.ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "శతాబ్దాల నాటి వేదన ముగింపునకు వస్తోంది. శతాబ్దాల సంకల్పం నెరవేరుతోంది. నేడు 500 సంవత్సరాలుగా వెలుగుతున్న యజ్ఞానికి పూర్ణాహుతి. విశ్వాసం ఒక్క క్షణం కూడా చెక్కుచెదరలేదు. ఈ ధర్మ ధ్వజం కేవలం ఒక జెండా మాత్రమే కాదు, ఇది భారతీయ నాగరికత పునరుజ్జీవనానికి చిహ్నం. దీని కాషాయ రంగు, దానిపై చెక్కిన సూర్యవంశం కీర్తిని వర్ణించే ఓం అనే పదం .. వృక్షం రామ రాజ్య కీర్తిని సూచిస్తుంది. ఈ ధ్వజం సంకల్పం, ఇది విజయం. ఇది పోరాటం నుంచి సృష్టికి సంబంధించిన కథ. ఇది సాధువుల తపస్సు సమాజ భాగస్వామ్యం సార్థకమైన ఫలితం." అని అన్నారుప్రధాని మోదీ మాట్లాడుతూ.. "పేదరికం లేని, ఎవరూ బాధపడని .. నిస్సహాయంగా లేని సమాజాన్ని మనం నిర్మిద్దాం. ఏదో కారణంతో ఆలయానికి రాలేని వారు, దూరం నుంచే ఆలయ ధ్వజాన్ని చూసి నమస్కరించినా, వారికి కూడా అంతే పుణ్యం లభిస్తుంది. ఈ ధర్మ ధ్వజం కూడా ఈ ఆలయం లక్ష్యానికి చిహ్నం. ఈ ధ్వజం దూరం నుంచే రామలాలా జన్మభూమిని చూపిస్తుంది. యుగయుగాల పాటు శ్రీరాముని ఆదేశాలను ప్రేరణలను మానవాళికి అందిస్తుంది. ప్రపంచంలోని కోట్లాది రామ భక్తులకు ఈ ప్రత్యేక సందర్భంలో శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను." అని అన్నారు.ప్రధాని మోదీ

...మిగతాది 2 లో




# కాస్కో రాజా..

## టికెట్ ఎవరికి.. గెలుపు ఎవరిది..

- ఎన్నికల షెడ్యూల్ విడుదలతో అప్రమత్తమైన పార్టీలు
- అభ్యర్థుల కోసం వేట మొదలు.. ఆశావహుల్లో గుబులు

**మొత్తానికి స్థానిక సమరానికి వేళాయింది. గ్రామపంచాయతీ ఎన్నికలకు మంగళవారం ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేసింది. మొత్తం12,760 గ్రామపంచాయతీలు, 1,13,534 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఎన్నికల కమిషన్ ప్రకటనతో పల్లెల్లో సందడి మొదలైంది. దాదాపు రెండేళ్లకుపైగా ఆలస్యంగా ఎన్నికలు జరుగుతుండడంతో అటు పార్టీలు,ఇటు ఆశావహుల్లో టెన్షన్ మొదలైంది.**

**జయభేరి, యాదగిరిగుట్ట, నవంబర్ 25:**

గ్రామాల్లో సర్పంచ్ తో పాటు వార్డు మెంబర్ టికెట్ల కోసం ఒక్కో పార్టీ నుంచి అనేక మంది ఆశావహులు ఉండడంతో రాజకీయ పార్టీలు తలలు పట్టుకునే పరిస్థితి. అధికార కాంగ్రెస్ జోష్ మీదున్నా అభ్యర్థుల ప్రకటనలతో ఇరుకున పడే అవకాశాలు గట్టిగానే ఉన్నాయి. ఇక అధికారం కోల్పోయి ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్, గట్టి పోటీ ఇచ్చేందుకు బీజేపీ కూడా స్థానిక ఎన్నికలపైనే ఆశాలు పెట్టుకుంది. స్థానిక ఎన్నికల్లో ఎలాగైనా సత్తా చాటి తమ ఉనికిని చాటుకోవాలని చూస్తోంది. అయితే పార్టీల టికెట్లు ఎవరికి లభిస్తాయని,ఇండిపెండెంట్ ఎవరు నిలబడతారోనని, ఎవరు గెలుస్తారని గ్రామాల్లో మాత్రం ఇప్పటికే చర్చలు మొదలయ్యాయి. యాదగిరిగుట్ట మండలంలోని 23 గ్రామ పంచాయతీల్లోని ఇటు కాంగ్రెస్,అటు బీఆర్ఎస్, బీజేపీతో పాటు కమ్యూనిస్టులు ఇప్పటికే కసరత్తు మొదలు పెట్టారు.



2 లో

మొదటిపేజీ తరువాయి

## ఇక పంచాయతీ సమరం

రాష్ట్రంలో గ్రామ ఓటర్లు 1.66 కోట్ల మంది ఉన్నారన్నారు. సెప్టెంబర్ 29న ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించామని, కొన్ని కారణాల వల్ల అక్టోబర్ 9న షెడ్యూల్‌పై స్టే విధించారని ఎస్ఈసీ కుముదిని పేర్కొన్నారు. ఈ నెల 27నుంచి తొలి దశల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్నది. నవంబర్ 30 నుంచి రెండో విడత ఎన్నికలకు నామినేషన్లు మొదలుకానుండగా.. మూడో దశ నామినేషన్ల ప్రక్రియ డిసెంబర్ 3వ తేదీన ప్రారంభమవుతుందని రాణి కుముదిని వివరించారు.

## ఆదానీ, అంబానీలను..

దురుద్దేశంతోనే ఈ భూకుంభకోణానికి తెరలేపారని అన్నారు.తక్కువ ధరకు 9,292 ఎకరాలను ధారాదత్తం చేసే కుట్రలు జరుగుతున్నాయని ఆయన ధ్వజమెత్తారు. ఇదివరకు పరిశ్రమలు, ప్రజల ఉపాధి కోసం ఇచ్చిన భూములలో ప్రైవేటు వ్యక్తులు అపార్టుమెంట్లు కడతామంటే ప్రభుత్వం అనుమతిస్తోందని అన్నారు. గత ఐదారు దశాబ్దాలుగా హైదరాబాద్ నగరంలో 21 పారిశ్రామిక వాడలు ఏర్పడ్డాయని ఆయన గుర్తుచేశారు. ప్రజల భూములను తీసుకుని ప్రభుత్వాలు పరిశ్రమలకు ఇచ్చాయని, నగరం విస్తరించడంతో పరిశ్రమలు నగరం మధ్యలోకి వచ్చాయని తెలిపారు.అధికారంలో ఉన్నప్పుడు కాలుష్యం లేని పరిశ్రమలు లేదా కంపెనీల ఏర్పాటుకు గ్రిడ్ పాలసీని తీసుకువచ్చినట్లు ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న భూదందాపై విద్యార్థి నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. పారిశ్రామిక వాడల భూములను విక్రయించి రూ.4 లక్షల కోట్లకు పైగా కుంభకోణం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. 9,292 ఎకరాల భూమిని ధారాదత్తం చేసేందుకు రేవంత్ రెడ్డి సోదరులు, అనుయాయులు ఒప్పందాలు చేసుకున్నారని ఆయన మండిపడ్డారతెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత తెలంగాణ ప్రజలదేనని, ముఖ్యంగా విద్యార్థులు ఈ దిశగా దృష్టి సారించాలని అన్నారు. విద్య, ఉపాధి, కాంట్రాక్టులు, రాజకీయాల్లో 42 శాతం కోటా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ముస్లింలందరికి న్యాయం జరుగుతుందా? అని ప్రశ్నించారు. తెలంగాణపై బీఆర్ఎస్ పార్టీకి ఉన్న ప్రేమ ఏ పార్టీకి ఉండదని అన్నారు. తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన ఉద్ఘాటించారు.

## అందుబాటులోకి ప్రభుత్వ అవేర్ యాప్

అధికారులతో మాట్లాడుతూ, ప్రజామోదం మేరకే మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో పనులు చేపట్టేలా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా, గ్రామీణ ప్రాంతాల్లోనూ గ్రామ సభల అనుమతి లేకుండా పనులు చేపట్టవద్దని, నరేగా (NREGA) పనులకూ ఇదే నిబంధన వర్తించేలా చూడాలని స్పష్టం చేశారు.మంత్రులు, ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమర్థంగా వివిధ అంశాలను ప్రజల ముందు ఉంచాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రభుత్వ విభాగాలు సాంకేతికతను మరింతగా అందిపుచ్చుకోవడంతో పాటు సామర్థ్యాలను పెంచుకోవాలని పేర్కొన్నారు. సుపరిపాలన లాంటి మోడల్ ఆఫ్ గవర్నెన్స్ ద్వారానే ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరుగుతుందని, క్షేత్రస్థాయిలో ప్రజలకు మంచి సేవలు అందించడం ద్వారానే దీనిని సాధించవచ్చని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల అమలు, పౌరసేవలకు సంబంధించి ప్రతి అంశంలోనూ జవాబుదారీతనం కీలకమైన అంశంగా పరిగణించాలన్నారు. దీనికి సంబంధించి 175 నియోజకవర్గాల్లోనూ కెపాసిటీ బిల్డింగ్ (సామర్థ్య పెంపు) కూడా జరగాలని అన్నారు. ప్రజల్లో సానుకూలత పెరిగేలా సూక్ష్మ స్థాయి వరకు విశ్లేషణ జరగాలని సూచించారు. ఇటీవల రాష్ట్రంలో మొక్కజొన్న, కాటన్ (పత్తి), అరటి పంటల్లోని సమస్యను పరిష్కరించి రైతులకు ధర దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వ శాఖలు ఆర్థిక, ఆర్థికేతర అంశాలను ప్రాధాన్యతా క్రమంలో పనులు పూర్తి చేయాలని, తద్వారా ప్రజల్లో సానుకూల ధోరణి పెరిగేందుకు వీలుగా కార్యాచరణ ఉండాలన్నారు. నిరంతరం డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకునేలా ప్రణాళికలు ఉండాలని సూచించారు. పౌర సేవల్ని అందించటంలో నిర్లక్ష్యంగా ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.త్వరలో ప్రజలకు అందుబాటులోకి 'అవేర్ యాప్' తీసుకురావాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. వాతావరణ హెచ్చరికలు సహా 42 అంశాల్లో నిరంతర సమాచారం కోసం ఈ యాప్‌ను ప్రజల వినియోగం కోసం విడుదల చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలూ డేటా లేక్‌కు అనుసంధానం కావాలని సూచించారు. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో బ్యాండ్ విడ్త్ కనెక్టివిటీని పెంచాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లలోని తాగు నీరు, పరిశుభ్రత తదితర అంశాలపై పర్యవేక్షణ జరగాలని సూచించారు. దీనిపై ఓ యాప్‌ను రూపొందించి రోజువారీగా తనిఖీ చేస్తున్నామని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు.

తిరుమలలో టీటీడీ భక్తులకు అందించే సేవలు, క్రౌడ్ మేనేజ్‌మెంట్, సెక్యూరిటీ లాంటి అంశాలను అధ్యయనం చేసి ఇతర దేవాలయాల్లో అమలు చేయాలని చంద్రబాబు సూచించారు. కాలుష్య నియంత్రణ మండలితో కలిసి ఎయిర్ క్వాలిటీ సెన్సార్లను ఏర్పాటు చేసి ఆ వివరాలను కూడా ప్రజలకు అందించాలన్నారు. సుపరిపాలనా అంశాలపై డిసెంబరులో ఎమ్మెల్యేలు, ఎంపీలతో వర్క్‌షాప్ నిర్వహించనున్నట్టు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## కాస్కో రాజా..

గ్రామాల్లో సేవా కార్యక్రమలు చేస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం మొదలెట్టారు. కాగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ గెలిచే అభ్యర్థుల కోసం వేట మొదలు పెట్టింది. ఈసారి గెలిచే అభ్యర్థులకే టికెట్ ఇచ్చి స్థానిక ఎన్నికల్లో గట్టి పట్టు సాధించాలని రాజకీయ పార్టీలు చూస్తున్నాయి. కాగా యాదగిరిగుట్ట మండలంలోని సీపీఐతో కలిసి కాంగ్రెస్ ఎన్నికలకు వెళ్లనుందనే ప్రచారం జోరుగా సాగుతున్నా కాంగ్రెస్ నేతలు మాత్రం పొత్తు వద్దంటున్నట్లు సమాచారం. కాగా స్థానిక పోరు మొదలైంది. గ్రామాల్లో ఎన్నికల సందడితో కాస్కో రాజా అంటూ పందాలూ మొదలయ్యాయి. పార్టీలు ఎత్తులకు పైఎత్తులు వేస్తూ గెలుపొందాలని చూస్తున్నాయి. స్థానిక ఎన్నికల్లో గెలుపు గెవరి సొంతమవుతుందో వేచి చూడాలి మరి.

## అభివృద్ధి చెందిన దేశంలా ఉండాలి

మాట్లాడుతూ.. "రామ మందిరం నిర్మాణానికి సహకరించిన ప్రతి దాతకు నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ప్రతి శ్రామికుడు, ప్లానర్, ఆర్కిటెక్ట్‌ను అభినందిస్తున్నాను. శ్రీరాముడు అయోధ్య నుంచి వనవాసానికి వెళ్ళినప్పుడు యువరాజు రాముడు, తిరిగి వచ్చినప్పుడు మర్యాద పురుషోత్తముడిగా తిరిగి వచ్చాడు. అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడానికి కూడా సమాజం యొక్క ఇదే సామూహిక శక్తి అవసరం. రామ మందిరం దివ్య ప్రాంగణం భారతదేశ సామూహిక సామర్థ్యం యొక్క చైతన్య స్థలంగా మారుతోంది. ఇక్కడ సప్తస్థలి ఉన్నాయి నిషాద్ రాజ్, మా శబరి ఆలయం ఉంది. ఇక్కడ మహర్షి వశిష్ఠ, మాత అహల్య, మహర్షి అగస్త్య, సాధువు తులసీదాస్, మహర్షి విశ్వామిత్రులు ఉన్నారు. ఇక్కడ జటాయువు, ఉడుత విగ్రహాలు కూడా ఉన్నాయి. ఇవి పెద్ద సంకల్పాల కోసం చిన్న ప్రయత్నాల ప్రాముఖ్యతను చూపుతాయి." అని అన్నారుప్రధాని మాట్లాడుతూ.. "ఎప్పుడైనా రామ మందిరం వస్తే సప్త ఆలయాలను కూడా సందర్శించండి. స్నేహం, కర్తవ్యం, సామాజిక సామరస్యం విలువలకు ఇది బలం చేకూరుస్తుంది. మన రాముడు భావనతో కలుస్తాడు. అతని కోసం వ్యక్తి యొక్క కులం కాదు, అతని భక్తి ముఖ్యం. అతనికి వంశం కాదు, విలువలు ప్రియం. అతనికి శక్తి కాదు, సహకారం గొప్పదిగా అనిపిస్తుంది. మనం కూడా అదే భావనతో ముందుకు సాగుతున్నాం మహిళలు, దళితులు, యువకులు, వంచితులు. ప్రతి వర్గాన్ని అభివృద్ధి కేంద్రంగా ఉంచారు. దేశంలో ప్రతి వ్యక్తి, ప్రతి వర్గం, ప్రతి ప్రాంతం శక్తివంతంగా ఉన్నప్పుడు, సంకల్పం నెరవేరడానికి అందరి ప్రయత్నం అవసరం." అని అన్నారు.ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "మనందరి ప్రయత్నాలతోనే 2047 నాటికి దేశం స్వాతంత్ర్యం పొంది 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పుడు, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలి. రాముడి నుంచి దేశం సంకల్పం గురించి చర్చించాం. మనం 1000 సంవత్సరాల పాటు భారతదేశానికి పునాది వేయాలి, కేవలం వర్తమానం గురించి ఆలోచించేవారు రాబోయే తరాలకు అన్యాయం చేస్తారు. మనం లేనప్పుడు కూడా ఈ దేశం ఉంది... మనం లేనప్పుడు కూడా ఈ దేశం ఉంటుంది. దీని కోసం మనం రాముడి నుంచి కూడా నేర్చుకోవాలి. అతని ప్రవర్తనను మనం ఆత్మసాక్షాత్కరించుకోవాలి. సమాజాన్ని శక్తివంతం చేయాలంటే, మనలో ఉన్న రాముడిని మనం ప్రతిష్టించాలి. నవంబర్ 25వ తేదీ ఈ చారిత్రాత్మక దినం మన వారసత్వం పట్ల గర్వించదగిన అద్భుతమైన క్షణం. దీనికి కారణం ధర్మ ధ్వజంపై చెక్కబడిన కోవిదార్ వృక్షం." అని అన్నారు.

# రాజ్యాంగంలో భారతీయతపై చర్చ

**భారత రాజ్యాంగం, జాతీయ జెండా, కులవ్యవస్థపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అభిప్రాయాలపై ఎప్పుడూ విమర్శలు వినిపిస్తూనే ఉంటాయి.ఈ మూడు ప్రధాన అంశాలపై స్వాతంత్ర్యం నుంచి ఇప్పటిదాకా అనేక సందర్భాల్లో ఆర్ఎస్ఎస్ చాలాసార్లు తన అభిప్రాయాలు మార్చుకుంది.**




''అనేక పశ్చిమ దేశాల రాజ్యాంగాల నుంచి అనేక విషయాలు తీసుకుని వైవిధ్యభరితంగా మన రాజ్యాంగం రూపొందించారు. దాంట్లో మన సొంతం అని పిలవడానికి ఏదీ లేదు. మన జాతీయ లక్ష్యానికి సంబంధించి, మన జీవితాల్లోని ప్రాధాన్యాలకు సంబంధించి ఒక్క పదమన్నా అదులో ఉందా? లేదు..'' అని 'బంచ్ ఆఫ్ థాట్స్' పుస్తకంలో సంఘ్ రెండో అధ్యక్షుడు మాధవ్ సదాశివరావ్ గోల్వాల్కర్ రాశారు''రేపు అధికారం చేపట్టబోతున్న వాళ్లు మన చేతుల్లో త్రివర్ణజెండా ఉంచుతారు. కానీ దాన్ని హిందువులు ఎప్పుడూ గౌరవించరు, తమ సొంతంగా భావించరు. మూడు అనే పదం మంచిది కాదు. మూడు రంగులతో ఉండే జెండా మానసికంగా చాలా తీవ్రమైన చెడు ప్రభావం చూపుతుంది. దేశానికి ప్రమాదకరమైనది'' అని భారత్‌కు స్వాతంత్ర్యం రావడానికి ఒకరోజు ముందు 1947 ఆగస్టు 14న తన పత్రిక ఆర్గనైజర్‌లో ఆర్ఎస్ఎస్ రాసిన వ్యాఖ్యలను చాలామంది విమర్శిస్తుంటారు.ఆర్ఎస్ఎస్ భారత రాజ్యాంగాన్ని తిరస్కరించిందని ప్రముఖ లాయర్, రాజకీయ వ్యాఖ్యాత ఏజీ నురానీ 'ది ఆర్ఎస్ఎస్: దేశానికి ప్రమాదం' అనే తన పుస్తకంలో రాశారు. ఏజీ నురానీ బాంబే హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పనిచేశారు.''రాజ్యాంగాన్ని హిందూ వ్యతిరేకమైనదిగా పేర్కొంటూ, దేశంలో తాము ఎలాంటి రాజకీయం కోరుకుంటున్నామో తెలియజేస్తూ 1993 జనవరి 1న సంఘ్ శ్వేతపత్రం ప్రచురించింది. భారత్ సమగ్రతను, సోదరభావాన్ని, మతపరమైన సౌభ్రాతృత్వాన్ని దెబ్బతీసింది ఎవరు? ఆకలి చావులకు, నిరుద్యోగితకు, అవినీతికి, మతపరమైన అసహనానికి కారణం ఎవరు? దీనికి సమాధానం 'భారత ప్రస్తుత రాజ్యాంగం' అనే శ్వేతపత్రంలో ఉంది'' అని నురానీ రాశారు.1992 డిసెంబరు 6న బాబ్రీ మసీదు విధ్వంసం జరిగిన కొన్ని రోజుల తర్వాత ఈ శ్వేతపత్రం ప్రచురితమైంది.''ప్రస్తుత రాజ్యాంగం దేశ సంస్కృతి, స్వభావం, పరిస్థితులు మొదలైన వాటికి విరుద్ధంగా ఉంది. దీనిపై ఇతర దేశాల ప్రభావం ఎక్కువగా ఉంది. ప్రస్తుత రాజ్యాంగాన్ని రద్దు చేసిన తర్వాతే మన ఆర్థిక విధానం, న్యాయ, పరిపాలనా నిర్మాణం, ఇతర జాతీయ సంస్థల గురించి మనం కొత్తగా ఆలోచించాల్సి ఉంటుంది'' అని శ్వేతపత్రం పీఠికలో స్వామి హిరానంద్ రాసినట్టు నురానీ చెప్పారు.రాజ్యాంగంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉందని, భవిష్యత్తులో ఈ దేశం నీతి, ప్రతిభకు అనుగుణంగా రాజ్యాంగాన్నిస్వీకరించాలని 1993 జనవరిలో అప్పటి ఆర్ఎస్ఎస్ చీఫ్ రాజేంద్ర సింగ్ రాశారని తన పుస్తకంలో నురానీ పేర్కొన్నారు.1993 జనవరి 24న అప్పటి బీజేపీ అధ్యక్షుడు మురళీ మనోహర్ జోషి కూడా రాజ్యాంగాన్ని కొత్తగా పరిశీలించాలనే డిమాండ్‌ను ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురంలో పునరుద్ఘాటించారు.

2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు, కొంతమంది బీజేపీ నేతలు 'అబ్‌కి బార్ 400 పార్' (ఈసారి మేము 400 దాటతాం)అన్ననినాదం నిజమైతే...అది రాజ్యాంగాన్ని మారుస్తుందని ప్రకటనలు చేయడం ప్రారంభించారు.అలా చేయాలనే ఉద్దేశం లేదని బీజేపీ చాలాసార్లు స్పష్టం చేసినప్పటికీ, రాజ్యాంగంలో భారీగా ప్రాథమిక మార్పులు చేయడానికి పార్టీ ప్రయత్నించిన ఉదాహరణలు ఉన్నాయిఅటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధానిగా ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడినప్పుడు, వారు చేసిన మొదటి పని రాజ్యాంగాన్ని సమీక్షించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేయడం. చాలా గందరగోళం చెలరేగిన తర్వాత వారు కమిటీ ఏర్పాటుకు గల కారణాన్ని మార్చారు. రాజ్యాంగాన్ని పూర్తిగా సమీక్షించడానికి బదులుగా, ఇప్పటివరకు రాజ్యాంగం ఎలా పనిచేసిందో కమిటీ పరిశీలిస్తుందని చెప్పారు'' అని నీలాంజన్ ముఖోపాధ్యాయ్ తెలిపారు. వాజ్‌పేయి ప్రభుత్వంలో రాజ్యాంగాన్ని సమీక్షించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేశారని, ప్రస్తుత రాజ్యాంగం స్థానంలో కొత్త రాజ్యాంగం ఉండాలని ఆర్ఎస్ఎస్, బీజేపీ భావించాయని ముఖోపాధ్యాయ్ తెలిపారు.నరేంద్ర మోదీ మాత్రం 2014లో ప్రధాని అయిన వెంటనే రాజ్యాంగం భారతదేశంలోని ఏకైక పవిత్ర గ్రంథం అని, పార్లమెంటును ప్రజాస్వామ్య దేవాలయం అని పిలవడం ప్రారంభించారు''ఈ రాజ్యాంగాన్ని మన ప్రజలు తయారుచేశారు. రాజ్యాంగం మన దేశ ఏకాభిప్రాయం. కాబట్టి రాజ్యాంగాన్ని క్రమశిక్షణగా అనుసరించడం ప్రతి ఒక్కరి కర్తవ్యం. ఆర్ఎస్ఎస్ ఇప్పటికే దీన్ని విశ్వసిస్తోంది.

స్వతంత్ర భారతదేశం అన్ని చిహ్నాలను, రాజ్యాంగ స్ఫూర్తిని మేము పూర్తిగా గౌరవిస్తూనే ఉన్నాం'' అని ఆర్ఎస్ఎస్ అధ్యక్షుడు మోహన్ భగవత్ 2018లో దిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో మాట్లాడుతూ అన్నారు. బద్రీ నారాయణ్ ఒక సామాజిక చరిత్రకారుడు, సాంస్కృతిక శాస్త్రవేత్త. ఆయన ప్రస్తుతం అలహాబాద్‌లోని గోవింద్ వల్లభ్ పంత్ సోషల్ సైన్స్ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.''రాజ్యాంగాన్ని పూర్తిగా గౌరవిస్తున్నామని, రాజ్యాంగంతో ఉన్నామని, రాజ్యాంగ విలువలను విశ్వసిస్తున్నామని కొన్నేళ్లగా ఆర్ఎస్ఎస్ స్పష్టం చేస్తోంది.

వివాదాలు సృష్టించాలనుకునేవారు ఏ విషయాన్నయినా లేవనెత్తవచ్చు. అన్నింటిలో రాజకీయాలు చూడొచ్చు. మోహన్ భగవత్ లేదా ఆయన కంటే ముందు బాలాసాహెబ్ డియోరాస్ చేసిన ఆర్ఎస్ఎస్ ప్రకటనలను మీరు గమనిస్తే, ఆర్ఎస్ఎస్ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని విశ్వసిస్తోందని స్పష్టంగా తెలుస్తుంది'' అని నారాయణ్ అన్నారు.ఆర్ఎస్ఎస్‌కు రాజ్యాంగంతో లోతైన అనుబంధం ఉందని, రాజ్యాంగానికి సంబంధించి గత రెండు దశాబ్దాలుగా ఆర్ఎస్ఎస్ వైఖరి రాజ్యాంగానికి అనుకూలంగా ఉందని, అందులో ఎలాంటి వైరుధ్యం లేదని ప్రొఫెసర్ బద్రీ నారాయణ్ చెప్పారు.భారత పార్లమెంటు రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు అయిన సందర్భంగా డిసెంబర్ 2024లో జరిగిన వేడుకలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ రాజ్యాంగం, మనుస్మృతి అంశంపై హిందుత్వ సిద్ధాంతకర్త వి. డి. సావర్కర్ రచనలను ఉదహరించడం ద్వారా బీజేపీని లక్ష్యంగా చేసుకున్నారు.తన కుడి చేతిలో రాజ్యాంగం, ఎడమ చేతిలో మనుస్మృతి కాపీని పట్టుకుని రాహుల్ గాంధీ మాట్లాడారు. మన రాజ్యాంగంలో భారతీయత ఏమీ లేదని, రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి ఉండాలని సావర్కర్ తన రచనలలో స్పష్టంగా పేర్కొన్నారని రాహుల్ గాంధీ చెప్పారు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించింది. నాలుగు రోజుల తర్వాత, సంఘ్‌తో సంబంధం ఉన్న వ్యక్తులు రాసిన ఓ సంపాదకీయంలో రాజ్యాంగంలో భారతీయత ఏమీ లేదని రాసి ఉంది'' అని దిల్లీ విశ్వవిద్యాలయంలో రాజకీయ శాస్త్రం బోధించిన, ఆర్ఎస్ఎస్, హిందూ జాతీయవాదం అనే విషయాలపై అనేక పుస్తకాలు రాసిన ప్రొఫెసర్ షంసుల్ ఇస్లాం చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం రాజ్యాంగం ప్రాథమిక నిర్మాణంపై, దానిని మార్చలేమని 1973లో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై చర్చను ప్రారంభించిందని ముఖోపాధ్యాయ్ చెప్పారు.'రాజ్యాంగం ప్రాథమిక నిర్మాణం అనేదేమీ లేదని, ప్రతిదీ మార్చవచ్చని ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్కడ్, న్యాయశాఖ మాజీ మంత్రి కిరణ్ రిజిజు అందుకే వాదిస్తున్నారు. చట్టసభ అత్యున్నతమని వారు చెబుతున్నారు....అంటే రాజ్యాంగంలో ఏదైనా మార్చడానికి మీకు పార్లమెంటులో మెజారిటీ ఉంటే చాలు'' అని ముఖోపాధ్యాయ్ చెప్పారు''ఆ సమయంలో జాతీయ స్వాతంత్ర్య పోరాటానికి కాంగ్రెస్ ప్రధాన స్రవంతి వేదికగా ఉందన్నది నిజం. స్వాతంత్ర్య లక్ష్యం నుంచి ఆర్ఎస్ఎస్ కూడా ప్రేరణ పొందింది. కానీ కాంగ్రెస్‌తో పోలిస్తే ఆర్ఎస్ఎస్‌కు భిన్నమైన ఉనికి ఉంది. ఆర్ఎస్ఎస్ ఉనికికి చిహ్నం కాషాయం. కాబట్టి, నా ఉద్దేశం ప్రకారం డాక్టర్ హెడ్గేవార్ రాసిన లేఖలో రెండు విషయాలు ఉండుంటాయి..'మనం స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొంటున్నాం కానీ మన ఉనికి భిన్నమైంది. కాబట్టి మనం మన సొంత జెండాను ఎగురవేయాలి' అని హెడ్గేవార్ రాసి ఉంటారు'' అని రామ్ బహదూర్ రాయ్ అభిప్రాయపడ్డారు.'మన జాతీయ జెండా లేదా హిందీలో మనం పిలిచే 'తిరంగా' మనందరికీ ప్రియమైనది. 1947 ఆగస్టు 15న భారతదేశం స్వాతంత్ర్యం పొందిన రోజు, 1950 జనవరి 26న భారత్ రిపబ్లిక్‌గా అవతరించిన రోజు నాగ్‌పూర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయంలో తిరంగాను ఎగురవేశారు'' అని సంఘ్ అఖిల భారత ప్రచార ఇన్‌చార్జ్ సునీల్ అంబేకర్ తన పుస్తకం 'ఆర్ఎస్ఎస్ రోడ్ మ్యాప్స్ ఫర్ ది ట్వంటీ ఫస్ట్ సెంచరీ'లో రాశారు.1963లో గణతంత్ర దినోత్సవ కవాతులో పాల్గొన్న వాలంటీర్లు త్రివర్ణ పతాకం పట్టుకున్నారని అంబేద్కర్ కూడా చెప్పారు.1962లో చైనాతో యుద్ధం తరువాత అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ 1963లో గణతంత్ర దినోత్సవ పెరేడ్‌కు సంఘ్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించారని సంఘ్‌తో సంబంధం ఉన్న వ్యక్తులు తరచుగా చెబుతుంటారు కాషాయ జెండా శతాబ్దాలుగా భారతదేశ సాంస్కృతిక డీఎన్ఏకు ప్రాతినిధ్యం వహిస్తోంది. 2004లో జెండా కోడ్‌ను నియంత్రించే నిబంధనల సరళీకరణ తరువాత, తిరంగాను క్రమం తప్పకుండా సంఘ్ ప్రధాన కార్యాలయంలో అత్యున్నత ప్రమాణాల మధ్య ఎగరేస్తున్నారు. రిపబ్లిక్ డే, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నాగ్‌పూర్‌లోని ప్రధాన కార్యాలయంతో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లో కూడా జాతీయ జెండా ఎగరవేస్తారు. త్రివర్ణపతాకంతో పాటు భగవా ధ్వజ్ కూడా ఎగరేస్తారు'' అని ఆయన చెప్పారు. మొత్తం దేశ ప్రయోజనాల గురించి నిజాయితీగా ఆందోళన చెందుతున్న, సామాజిక సమానత్వానికి కట్టుబడి ఉన్న వ్యక్తుల కమిటీని ఏర్పాటు చేయాలని, ఏ వర్గానికి రిజర్వేషన్లు అవసరమో, ఎంతకాలం అవసరమో ఆ కమిటీ నిర్ణయించాలని భగవత్ అన్నారు.

## మున్సిపాలిటీలు జీహెచ్ఎంసీలో విలీనం



2. రాష్ట్రంలో ఇప్పుడున్నఎస్పిడిసిఎల్ ఎస్పిడిసిఎల్ రెండు డిస్కమ్‌లతో పాటు కొత్తగా మూడో డిస్కమ్ ఏర్పాటు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ కనెక్షన్లు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్, మిషన్ భగీరథ, సురక్షిత మంచి నీటి పథకాలు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్ సీవరేజ్ బోర్డ్ పవర్ కనెక్షన్లన్నీ కొత్త డిస్కమ్ పరిధిలోకి వస్తాయి.

3. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, రాబోయే పదేండ్లకు అవసరమయ్యే విద్యుత్తు సరఫరా, విద్యుత్తు ఉత్పత్తి అంచనాలను కేబినెట్ సమగ్రంగా చర్చించింది. విద్యుత్ విభాగం అధికారులు సమగ్రంగా సమర్పించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను పరిశీలించింది. పునరుత్పాదక విద్యుత్తు వినియోగం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నిబంధనల ప్రకారం.. రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా 3000 మెగా వాట్ల సోలార్ పవర్ కొనుగోలుకు వీలైనంత తొందరగా టెండర్లు పిలవాలని నిర్ణయం తీసుకుంది. ఐదేండ్ల పాటు విద్యుత్ సరఫరా చేసే కాల పరిమితి ఒప్పందాలతో ఈ టెండర్లు పిలవాలని కేబినెట్ నిర్ణయించింది.

4. సోలార్ పవర్ తరహాలోనే పంప్డ్ స్టోరేజ్ పవర్ వినియోగం పెంచాల్సి ఉంది. 2000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ పవర్ కొనుగోలుకు టెండర్లు పిలవాలని నిర్ణయం తీసుకుంది. ఐదేండ్ల కాల పరిమితితోనే ఈ టెండర్లు కూడా పిలవాలని కేబినెట్ నిర్ణయించింది. రాష్ట్రంలో పలు చోట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలున్నాయి. పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్లను నెలకొల్పేందుకు ముందుకు వచ్చే కంపెనీలు, పెట్టుబడిదారులకు అనుమతి ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే డిస్కమ్లు వద్ద ఉన్న ఎంవోయూలను కూడా పరిశీలించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 10 వేల మెగా వాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ ప్లాంట్ల ఏర్పాటుకు ఆసక్తి ప్రదర్శించే కంపెనీలకు ప్రభుత్వమే అవసరమైన భూమిని కేటాయించి, నీళ్లను అందిస్తుంది. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి చేసే విద్యుత్ ను ముందుగా మన డిస్కమ్‌లకే అమ్మాలనే షరతుతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుంది.

5. రాష్ట్రానికి వచ్చే కొత్త పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షించేందుకు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ లో భాగంగా రాష్ట్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది. కొత్తగా స్థాపించే పరిశ్రమలు తమకు అవసరమైన విద్యుత్‌ను తమతంట తామే సొంతంగా ఉత్పత్తి చేసుకునేందుకు అవకాశం కల్పించింది. కొత్త పరిశ్రమలు క్యాప్టివ్ పవర్ జనరేషన్ కు అప్లై చేసుకుంటే వెంటనే అనుమతి ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఇందులో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యానికి సంబంధించి ఎలాంటి గరిష్ఠ పరిమితి లేదు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలకు ఇప్పుడున్న విధానంలోనే విద్యుత్ సరఫరా జరుగుతుంది.

6. రామగుండం థర్మల్ పవర్ స్టేషన్‌లో కొత్తగా నిర్మించే 800 మెగావాట్ల ప్లాంట్‌ను ఎన్టీపీసీ అధ్వర్యంలో చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. పాల్వంచ, మక్తల్ లోనూ ఎన్టీపీసీ అధ్వర్యంలో విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించింది. ఎన్టీపీసీకి ఈ యూనిట్ నిర్మాణం అప్పగిస్తే ఎంత విద్యుత్ యూనిట్ రేట్ పడుతుంది.. జెన్ కో ద్వారా చేపడితే ఎంత రేట్ పడుతుందో.. ముందుగా అంచనాలు వేసుకొని తుది పరిశీలన చేయాలని కేబినెట్ నిర్ణయించింది.

7. హైదరాబాద్‌లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే బెంగుళూరులో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ సిస్టమ్ ఉంది. ఇటీవలే అక్కడ అమలు చేసిన విధానాన్ని అధికారులు అధ్యయనం చేసి వచ్చారు. అక్కడ అమలు చేసిన విధానం ప్రకారం జీహెచ్ఎంసీపరిధిలో అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టమ్ ఏర్పాటుకు దాదాపు రూ. 14 వేల 725 కోట్ల ఖర్చు అవుతుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. హైదరాబాద్ సిటీని విద్యుత్ సర్కిళ్ల వారీగా మూడు విభాగాలుగా విభజించుకొని.. ఈ ప్రాజెక్ట్ చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. విద్యుత్ తో పాటు టీ ఫైబర్, వివిధ కేబుల్ నెట్‌వర్క్ వైర్లన్నీ అండర్ గ్రౌండ్‌లోనే ఉండేలా చేయాలని, ఆ కంపెనీలతో సంప్రదింపులు జరపాలని నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించి వర్కింగ్ ప్లాన్ రెడీ చేయాలని అధికారులను ఆదేశించింది.

8. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్ద నల్లబెల్లి గ్రామంలో ఎస్సీ, ఎస్టీ బీసీ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి 20.28 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

9. ములుగు జిల్లా ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో స్పోర్ట్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు 40 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

10. జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో కొత్తగా అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పుడున్న 56 ఏటీసీ లతో పాటు కొత్తగా 6 ఐటీఐలలో ఏటీసీ లను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది.

# ప్రజాపాలనలో మహిళలకు పెద్దపీట

- మహిళలు ఆర్థికంగా ముందుండాలన్నదే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం
- మహిళలకు అండగా ప్రజా ప్రభుత్వం
- నాగులపల్లిలో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ
- నాగులపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా సంఘం అధ్యక్షుల ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమం



**జయభేరి, షాద్ నగర్, నవంబర్ 25 :**

మహిళలు ఆర్థికంగా అన్ని రంగాలలో ముందుండాలనే ముఖ్య ఉద్దేశంతో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని నాగులపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా మంగళవారం గ్రామపంచాయతీ ఆవరణలో ప్రతి మహిళకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. చీరల పంపిణీ కార్యక్రమంను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, మహిళా సంఘం అధ్యక్షులతో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు; కాంగ్రెస్ పార్టీ ఏర్పడినప్పటి నుండి ప్రతి ఒక్క కార్యక్రమంను ప్రణాళికాబద్ధంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్క సంక్షేమ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రజా పాలనలో ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. మొదటి రోజే అందరి మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగిందనీ, ఇదే విధంగా కార్యక్రమాలు చేపట్టి ప్రతి ఒక్కరికి ఇంటింటికి సంక్షేమ ఫలాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి హరి శంకర్ , గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు గౌడ్, నరసింహారెడ్డి, రవీందర్ రెడ్డి, టి. వెంకటేష్,నర్సింలు గౌడ్ , నరసింహ చారి, యాదయ్య, బౌరయ్య, వెంకట్రాంరెడ్డి, వెంకట్ రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షులు పాండు గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వి.స్వామి,మల్లేష్, హనుమంతు, మహిళా సంఘం అధ్యక్షులు అరుంధతి వెంకట్ రెడ్డి, సరిత,సంతోష, భాగ్యమ్మ, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ

- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు
- విధులకు హాజరుకాని ఎంఎల్ హెచ్ పికి షోకాజు నోటీసులు

**జయభేరి, యాదగిరిగుట్ట, నవంబర్ 25:**


యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలోని పల్లె దవాఖాను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు ఆకస్మిక తనిఖీ చేశారు. మంగళవారం పల్లె దవాఖానను తనిఖీ చేసిన కలెక్టర్ సిబ్బంది రెగ్యులర్ గా విధులకు హాజరవుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విధులకు హాజరుకాని ఎంఎల్ హెచ్ పికి షోకాజు నోటీసులు జారీ చేశారు. ఆస్పత్రికి వచ్చిన వృద్ధురాలు సోమక్కను పరామర్శించి ఎందుకు వచ్చావమని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో సరిగ్గా చూస్తున్నారా. మందులు ఇస్తున్నారా అని అడిగి ఇందిరమ్మ చీర తీసుకున్నావా అని ప్రశ్నించారు. ఇందిరమ్మ చీరను ఈ రోజు ఇస్తామని కలెక్టర్ కు సోమక్క చెప్పగా మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ వెంటనే చీరను ఇప్పించారు. చీర చాలా బాగుందని, గతంలో ఇచ్చిన దానికంటే ఈ చీర బాగుందని సోమక్క చెప్పినట్లు తెలిపారు. ఆయన వెంట స్థానిక అధికారులు,వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

**జయభేరి, గార్ల, నవంబర్ 25:**



మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసి,కోటి మందిని కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని ఇల్లెందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య అన్నారు.ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను స్వయంకృషి మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మార్కెట్ యార్డులో పంపిణీ చేశారు. అనంతరం 66 మంది లబ్ధిదారులకు 16 లక్షల నలభైవేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.నియోజకవర్గ పరిధిలోని 3193 మహిళా సంఘాలకు రెండు కోట్ల 86 లక్షల 93,948 కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళా సంఘాలకు అందజేశారు.సత్యనారాయణపురం గ్రామంలో సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించారు.ముల్కనూర్, గార్ల,చిన్న బంజారా,వస్రం తండా,లింగ్య తండా గ్రామాలలో 5.82 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న లింకు బీటీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,తెల్ల రేషన్ కార్డులు ఉన్న మహిళలందరికీ చీరలు అందించి వారిని కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు.ప్రభుత్వ పథకాలలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్,గ్యాస్ సిలిండర్ కు రూ.500 సబ్సిడీ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం,కొత్త రేషన్ కార్డులు,సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని,ప్రస్తుతం ప్రజా ప్రభుత్వంలో ప్రతి అర్హులైన కుటుంబానికి అందిస్తున్నామని అన్నారు.గత ప్రభుత్వం నాసిరకపు చీరలను మహిళలకు అందజేసి అవమానపరిచిందని,కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల గౌరవం కాపాడే విధంగా నాణ్యమైన చీరలను పంపిణీ చేస్తుందని అన్నారు.మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంకులు,సోలార్ ప్లాట్లు ఇస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు,పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ప్రత్యేక అధికారి శేషయ్య,ఎంపీడీవో మంగమ్మ, తహసిల్దార్ శారద, గార్ల బయ్యారం సిఐ రవికుమార్, ఎస్సై సాయి కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, మాజీ జడ్పిటిసి జాటోత్ ఝాన్సీ లక్ష్మి, మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్ లాల్, భూక్య నాగేశ్వరరావు,శీలంశెట్టి ప్రవీణ్ కుమార్, ఎం.సురేష్,యాకూబ్ పాషా,రామ్ సింగ్, రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.







# కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

- చల్లా ధర్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే

**జయభేరి, పరకాల నవంబర్ 25:**

బుధవారం మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ. రామారావు వరంగల్ పర్యటనను విజయవంత చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఉదయం 11:00 లకు హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో ఈ నెల 29 న జరిగే దీక్ష దివాస్, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల పై ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశం లో పాల్గొననున్నారు. కావున పరకాల, నడికూడ,ఆత్మకూర్, దామెర,గీసుగొండ, సంగెం, మండలాలు, పరకాల మున్సిపాలిటీ, జి హెచ్ ఎం సి 15,16,17 డివిజన్ల బిఆర్ఎస్ పార్టీ మండల, గ్రామ, డివిజన్ అనుబంధ కమిటీల అధ్యక్ష కార్యదర్శులు, కమిటీ సభ్యులు, సమన్వయ కమిటీ సభ్యులు, మాజీ ఎంపిపిలు, జెడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, మార్కెట్ , సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, యూత్ కమిటీ సభ్యులు,పార్టీ కుటుంబ సభ్యులు తప్పకుండ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# మృతి చెందిన సుజాత కుటుంబానికి ఆర్థిక సాయం



**జయభేరి, భువనగిరి టౌన్, నవంబర్ 25:**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ డివిజన్ పరిధిలోని విధులు నిర్వహిస్తున్న ఈసీ ఏ.ఎన్.ఎం సుజాత ఇటీవల ప్రమాదవశాత్తు అకాల మరణం పొందారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా వైద్యాధికారి మనోహర్ చేతుల మీదుగా కుటుంబ పిల్లల భవిష్యత్తు కోసం సహాయార్థం రూ. 1,60,000 నగదు రూపాయలను మంగళవారం జిల్లా పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో డిపాజిట్ చేయించడం జరిగింది. జిల్లా ఈసీ ఏఎన్ఎంల పక్షాన ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పనిచేస్తున్న ఈసీ ఏఎన్ఎం లు అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం సీతాదేవి, జిల్లా అధ్యక్షురాలు బి. మీనా, స్టేట్ జాయింట్ కార్యదర్శి ఏ. సుమతి,స్టేట్ జనరల్ సెక్రెటరీ జి. విజయలక్ష్మి, డాక్టర్ జ్యోతి సహకారంతో నీది సేకరించడం జరిగిందని మృతుని మృతురాలి కుటుంబానికి సహకారం అందించిన ప్రతి ఒక్కరికి జిల్లా అధ్యక్షురాలు మీనా ధన్యవాదాలు తెలిపారు.

# సహాయ కోశాధికారి సత్కరించిన పెన్షనర్స్ సంఘం



**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ వారు కార్యవర్గ సమావేశం నందు స్థానిక దేవరకొండ సబ్ ట్రెజరీ ఆఫీస్ సహాయ కోశాధికారిని కుమారి జువేరియా ను సేవాసదనంనకు ఆహ్వానించి ఉచిత రీతినా శాలువతో అధ్యక్ష, కార్యదర్శులు,కోశాధికారి, తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి, పంగునూరు లింగయ్య, జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి సన్మానించారు. సహ అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్ మాట్లాడుతూ కొందరు ఫ్యామిలీ పెన్షనర్స్ పుట్టిన తేది నమోదు లేక వారికి అడిషనల్ క్వాంటం రాక నష్టపోతున్నారు సమస్య పరిష్కారం చేయగలరని కోరినారు. సహాయ కోశాధికారి మాట్లాడుతూ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురాగలరు. పరిష్కారం చేయగలను అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్, పడమటి శాంతకుమారి, సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు తాడిశెట్టి సుదర్శన్, బొలుసాని సత్యనారాయణ కార్యవర్గం, కార్యవర్గ సభ్యులు, సభ్యులు తదితరు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి గాయత్రి మహా యజ్ఞం




**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణం పాత రామాలయం లో నిర్వహించిన శ్రీ మద్దిమడుగు పబ్బతి ఆంజనేయ స్వామి గాయత్రి మహా యజ్ఞం కార్యక్రమంలో పాల్గొని ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన BRS దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళా డైరీ లో భాగస్వామ్యం కావాలి

- మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ రాయితీ రుణాలు పంపిణీ
- కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి



**జయభేరి, పరకాల, నవంబర్ 25:**

హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఇందిరా మహిళా శక్తి మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. అంతకముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మూడు దఫాలుగా వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరిగిందని, ఇప్పుడు నాలుగో సారి ఇస్తున్నామన్నారు. ఏట 25వేల కోట్లకు తగ్గకుండా, వడ్డే లేని రుణాలు ఇస్తూ ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు చెల్లించాల్సిన 3వేల500 కోట్ల వడ్డీ సొమ్మును ఎగవేసిందన్నారు. 4 విడుతలలో వడ్డీ లేని రుణాలు 14 కోట్లు పంపిణీ చేశామని, 28880 మంది పరకాల నియోజకవర్గం మహిళలలు లబ్ధి పొందారున్నారు. స్వయం సహాయక సంఘాల ఆర్థిక స్థిరత్వం, మహిళల స్వావలంబనను పెంపొందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. పరకాల మహిళా డైరీలో ప్రతి మహిళా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు.

# సిట్ విచారణకు భూమన హాజరు

**జయభేరి, తిరుపతి. నవంబర్ 25:**

టీటీడీ పరకామణి చోరీ కేసుకు సంబంధించి వైసీపీ సీనియర్ నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి సిట్ అధికారుల ఎదుట విచారణకు హాజరయ్యారు. తిరుపతిలోని సిట్ కార్యాలయానికి వెళ్లే ముందు ఆయన మీడియాతో మాట్లాడుతూ, తనను ఈ కేసులో ఇరికించేందుకు కుట్ర జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారుఈ సందర్భంగా భూమన మాట్లాడుతూ, "ఈ కేసుకు, నాకు... భూమికి, నక్షత్ర మండలానికి ఉన్నంత వ్యత్యాసం ఉంది. దుష్టచతుష్టయం నన్ను ఈ కేసులో ఇరికించాలని తీవ్రంగా ప్రయత్నిస్తోంది" అని వ్యాఖ్యానించారు. టీడీపీ నేతలు నారా లోకేశ్, వర్ల రామయ్య, పట్టాభి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తనను విచారించాలని అధికారులపై తీవ్ర ఒత్తిడి చేశారని ఆయన ఆరోపించారు. "ఆ ఒత్తిడి భరించలేకనే అధికారులు నన్ను విచారణకు పిలిచారు. అయినను పోయి రావలె హస్తినకు" అని అన్నారు. కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తోందంటూ మీడియాపై కూడా భూమన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "కూటమి ప్రభుత్వాన్ని మోసే పిచ్చి శునకాలు అక్షరాల విరోచనాలతో తమ పత్రికలను నింపేశాయి" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అనంతరం ఆయన సిట్ అధికారుల విచారణకు వెళ్లారు.

# డ్యూటీలో దీక్షలా...

- పోలీసు శాఖ కఠిన ఆంక్షలు



**జయభేరి, హైదరాబాద్. నవంబర్ 25:**

తెలంగాణ పోలీసు శాఖ తమ సిబ్బంది మతపరమైన దీక్షలు చేపట్టడంపై కీలక, కఠినమైన ఆదేశాలు జారీ చేసింది. అయ్యప్ప దీక్ష వంటి మతపరమైన దీక్షల్లో ఉన్నవారు విధి నిర్వహణకు హాజరుకాకూడదని, తప్పనిసరిగా సెలవు తీసుకోవాలని స్పష్టం చేసింది.

ఈ నిబంధనలను ఉల్లంఘించి డ్యూటీలో దీక్షా వస్త్రాలతో కనిపించినందుకు సౌత్ ఈస్ట్ జోన్‌కు చెందిన కంచన్‌బాగ్ ఎస్సై కృష్ణకాంత్‌కు ఉన్నతాధికారులు మెమో జారీ చేశారు. ప్రస్తుతం అయ్యప్ప దీక్షల సీజన్ కావడంతో కానిస్టేబుళ్ల నుంచి ఉన్నతాధికారుల వరకు చాలామంది సిబ్బంది మాల ధరించారు. ఈ నేపథ్యంలో పోలీసు శాఖ ఈ కొత్త మార్గదర్శకాలను విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది. విధి నిర్వహణలో ఉన్న పోలీసులు యూనిఫామ్ లేకుండా నల్ల దుస్తులు, నల్ల కండువాలు ధరించడం, షూస్ లేకుండా తిరగడం వంటివి చేయరాదని హెడ్ ఆఫీస్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.

అలాగే, పోలీసులు విధుల్లో ఉన్నప్పుడు జుట్టు, గడ్డం పెంచుకోవద్దని కూడా ఉత్తర్వుల్లో పేర్కొంది.అయితే, మతపరమైన దీక్షలను శాఖ వ్యతిరేకించడం లేదని, క్రమశిక్షణకే ప్రాధాన్యత ఇస్తున్నామని ఉన్నతాధికారులు చెబుతున్నారు. దీక్ష చేపట్టాలనుకునే వారు ముందస్తుగా అనుమతి తీసుకుంటే రెండు నెలల వరకు సెలవులు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. దీక్షలో ఉంటూ విధులకు హాజరుకావడం మాత్రం నిబంధనలకు విరుద్ధమని తేల్చిచెప్పారు.

# జిల్లాస్థాయిలో విద్యార్థులకు మొదటి బహుమతి



**జయభేరి, దేవరకొండ:**

దేవరకొండ మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), దేవరకొండలోని విద్యార్థులు ఈనెల 22వ తేదీన నల్గొండలోని ప్రతీక్ రెడ్డి మెమోరియల్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాల పోటీలలో జానపద బృంద గానంలో మొదటి బహుమతి సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి మాట్లాడుతూ జిల్లాస్థాయిలో మా విద్యార్థులకు మొదటి బహుమతి రావడం చాలా సంతోషంగా ఉందని వీళ్ళని ప్రోత్సహించిన తెలుగు శాఖ అధ్యక్షులు & వైస్ ప్రిన్సిపాల్ జి .కోటయ్య అలాగే తెలుగు అధ్యాపకులు ఎ.శ్రీను విద్యార్థులకు పాడటంలో శిక్షణ ఇచ్చి పోటీలకు స్వయంగా దగ్గరుండి తీసుకెళ్లి మొదటి బహుమతి సాధించి తీసుకొచ్చినందుకు వీళ్ళ బృందానికి నా హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తూ రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతి సాధించాలని కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.కోటయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ సి.లింగమయ్య, సి ఓ ఈ జి.లింగారెడ్డి, డా.ఎం.ప్రభాకర్, డా. కె.రేణుక, ఎ.శ్రీను,ఆర్.శివ,వి. యాదయ్య , మధు తదితర కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# శాలిబండలో అగ్నిప్రమాదం

- స్పాట్ లో ఒకరి మృతదేహం..
- ప్రమాదం పై పలు అనుమానాలు..
- అగ్ని ప్రమాదమా?... కుట్రా?..

**జయభేరి, హైదరాబాద్:**

పాతబస్తి శాలిబండలో జరిగింది అగ్ని ప్రమాదమా?.. ఏదైనా కుట్రనా? అన్న అనుమానలు వ్యక్తం అవుతున్నాయి. గోమాతి ఎలక్ట్రానిక్ షాపులో అగ్ని ప్రమాదం కారణంగా ఎదురుగా ఉన్న పలు షాపులు ధ్వంసం అయ్యాయి. భారీ పేలుడు సంభవించడంతో ఎదురుగా ఉన్న జిమ్ లోని ఫాల్ సీలింగ్ పూర్తిగా ధ్వంసం అయింది. పక్కనే ఉన్న మరికొన్ని షాపులలో అద్దాలు పగిలిపోయాయి. రాత్రి 10 గంటల 25 నిమిషాలకి భారి శబ్దం వినపడడంతో ప్రజలు భయందోళనకు గురైయారు. మంటల తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా 8 ఫైర్ ఇంజన్లతో పాటు ఒక ఫైర్ రోబోట్ ను రంగంలోకి దింపారు. షో రూమ్ లో ఫ్రిడ్జ్, గీజర్ల వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు ఉన్న కారణంగా మంటల తీవ్రత ఎక్కువగా వుండింది. మంటలను పూర్తిగా అదుపు లోకి తీసుకున్నప్పటికీ ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ ఉన్న కారణంగా అప్పుడప్పుడు చిన్నగా నిప్పురవ్వలు ఎగసిపడ్డాయి. షో రూమ్ లో ఉన్న ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ పూర్తిగా కాలిపోయాయి. ఎలక్ట్రానిక్ షో రూమ్ పక్కనే ఉన్నటువంటి డ్రెస్సెస్ షాప్ కి కూడా మంటలు వ్యాపించడంతో పలు వాహనాలు కాలీ బూడిదయ్యాయి. అగ్ని ప్రమాద ఘటనలో ఒకరు మృతి చెందగా మరొక ఐదుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.

# హుస్నాబాద్ నియోజకవర్గంలోని మండలాల మహిళ సంఘాలకు నిధులు విడుదల



**జయభేరి, హుస్నాబాద్:**

మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి మహిళా సంఘాలకు 304 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు విడుదల చేసారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం నాడు మినిస్టర్ క్వార్టర్స్ లో హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన 7 మండలాలకు స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు పంపిణీ చేసారు. హుస్నాబాద్ లోని 7 మండలాల్లోని 5329 స్వయం సహాయక సంఘాలకు 5 కోట్ల 66 లక్షల 16 వేల రూపాయల వడ్డీ రుణాలు చెక్కులు పంపిణీ చేసారు. హుస్నాబాద్ మండలానికి సంబంధించి 445 మహిళా సంఘాలకు 46 లక్షల రూపాయలు, అక్కన్నపేట మండలానికి సంబంధించి 754 మహిళా సంఘాలకు 85 లక్షల రూపాయలు, కోహెడ మండలానికి సంబంధించి 964 మహిళా సంఘాలకు కోటి 18 లక్షల రూపాయలు, చిగురు మామిడి మండలానికి సంబంధించి 821 మహిళా సంఘాలకు 86 లక్షల రూపాయలు, సైదాపూర్ మండలానికి సంబంధించి 703 మహిళా సంఘాలకు 86 లక్షల రూపాయలు, ఎల్కతుర్తి మండలానికి సంబంధించి 775 మహిళా సంఘాలకు 74,42,00 రూపాయలు, భీమదేవరపల్లి మండలానికి సంబంధించి 867 మహిళా సంఘాలకు 85 లక్షల 16 వేల రూపాయల చెక్కులు విడుదల చేసారు.

# డిజిటల్ భద్రతపై సజ్జనార్ హెచ్చరిక

- ఆన్‌లైన్ వలల్లో జాగ్రత్త



**జయభేరి, హైదరాబాద్:**

డిజిటల్ భద్రతపై సజ్జనార్ హెచ్చరిక ఆన్‌లైన్ వలల్లో జాగ్రత్త. హైదరాబాద్ కమిషనర్ సజ్జనార్ డిజిటల్ భద్రతపై ప్రజలను అప్రమత్తం చేశారు. వ్యక్తిగత డేటా దుర్వినియోగం దేశవ్యాప్తంగా పెద్ద ముప్పుగా మారిందని, ఆన్‌లైన్‌లో ఉచిత కంటెంట్ పేరిట వచ్చే లింకులు సైబర్ నేరగాళ్ల వలలని ఆయన హెచ్చరించారు. తన ఎక్స్ అకౌంట్ ద్వారా వరుస పోస్టులు చేస్తూ, డబ్బు కంటే వ్యక్తిగత డేటాయే విలువైన ఆస్తి అని, అది దొంగిలించ బడితే తిరిగి పొందటం అసాధ్యమని స్పష్టం చేశారు.

# బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

**జయభేరి, దేవరకొండ :**



దేవరకొండ పట్టణంలోనీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గుడిపల్లి మండలం జీ. బీమనపల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నేతలు ,కార్యకర్తలు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. బీఆర్ఎస్ లో చేరిన నాయకులకు గులాబీ కండువాలను కప్పి మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ తమ పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి అని ఆయన అన్నారు.అసమర్ధ కాంగ్రెస్ పాలనలో సబ్బండ వర్గాలకు అన్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు.కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు విసుగు చెందారు అని ఆయన తెలిపారు.ఆరు గ్యారంటీల మోసాన్ని, 420హామీలను ప్రజలకు వివరించాలి అని ఆయన పిలుపు నిచ్చారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయింది అని ఆయన అన్నారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ఆయన తెలిపారు.ప్రతీ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటా అని ఆయన తెలిపారు.తెలంగాణలో రైతుల కన్నీటి గాధ అని,కాంగ్రెస్ ప్రభుత్వం పై తిరగబడుతున్న తెలంగాణ ప్రజలు అని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల మీద ఉన్న శ్రద్ధ రైతుల మీద లేదా రేవంత్ ప్రభుత్వానికి లేదు అని ఆయన అన్నారు.ఇది ప్రజా ప్రభుత్వం కాదు, పనికిరాని ప్రభుత్వం అని ఆయన పేర్కొనారు.వెనకటి రోజులు తెస్తాడు అంటే ఏమో అనుకున్నాం కానీ,అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల కష్టాలని గుర్తు చేస్తున్న రేవంత్ సర్కార్ అని అన్నారు.కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనలో తెలంగాణలో సబ్బండవర్గాలు ఆందోళన బాట పట్టాయి అని ఆయన తెలిపారు.స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పదేండ్ల పాటు అభివృద్ధి మార్గంలో పరుగులు తీసిన తెలంగాణ అని ఆయన గుర్తు చేశారు.నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వల్ల సంక్షోభంలో కూరుకుపోయింది అని ఆయన తెలిపారు.నిరుద్యోగులు, రైతులు, విద్యార్థులు రోడ్డెక్కారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు అని అన్నారు.ప్రజాపాలన అంటూ ఎన్నికల్లో ఊదర గొట్టిన హస్తం పార్టీ నేతలు తెలంగాణలో సమస్యలను చెప్పుకునేందుకు కూడా అవకాశం లేకుండా చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఎప్పుడో అటకెక్కించిన ప్రభుత్వ పెద్దలు బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన సంక్షేమ పథకాలకూ తిలోదకాలిచ్చారు అని ఆయన తెలిపారు. పార్టీలో చేరిన వారిలో కంభంపాటి శ్రీను,సింగం వెంకటయ్య, బోగాజు సైద్ది రెడ్డి, బెల్లీ కోటేష్,అంజి, లింగస్వామి, గుండబోయిన శివ,సుదినబోయిన అంజి, జిల్లిబోయిన వెంకటేష్, ఎంపర్ల లింగయ్య, సంకబుడ్డి కోటేష్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్లుగూరి వల్లపు రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ముఖ్య సలహాదారులు అర్వపల్లి నర్సింహ, మాజీ సర్పంచ్ తోటకూరి పరమేష్, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎర్ర యాదగిరి,కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి,దూదిపాల రాజేందర్ రెడ్డి, రాయినబోయిన శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# షష్ఠి జాతరను విజయవంతం చేయండి


- చైర్మన్ కొలుగురి రాజేశ్వర్ రావు
- ఘనంగా ప్రారంభమైన షష్ఠి జాతర
- మంగళవారం అష్టదిగ్బంధం.
- బుధవారం ఊరేగింపుగా షష్ఠి బోనం

**జయభేరి, పరకాల, నవంబర్ 25:**



పరకాల పట్టణంలో దైవిక మహిమతో ప్రసిద్ధి చెందిన శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయంలో షష్ఠి జాతరకు సిద్ధమౌతోంది. సాక్షాత్ పార్వతి దేవి తపస్సు ఫలితంగా ప్రతిష్ఠించిన దైవిక లింగంగా వెలసిన ఈ ఆలయం, ప్రతి సంవత్సరం జరిగే ఈ జాతర కారణంగా భక్తుల రద్దీతో కళకళలాడుతుంది. జాతర సమయంలో ఆలయ పరిసరాలు భక్తి శ్రద్ధలతో నిండి ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంటాయి. మంగళవారం సాయంత్రం ఆలయంలో పసుపుతో స్వామికి అభిషేకం చేసి అష్టదిగ్బంధనం చేయడం జరిగింది. బుధవారం షష్టిబోనంతో స్వామివారి గర్భాలయంలోకి ప్రవేశించగానే అభిషేకం చేసిన పసుపు కుంకుమగా మారి కుంకుమేశ్వరుడిగా మారిపోతాడని పిలిస్తే పలికే కుంకుమేశ్వరుడి మహిమలు మనము కళ్ళారా వీక్షిస్తూ స్వామివారి కరుణాకటాక్షాలు పొందాలని కోరారు. ఈ ఏడాది జాతర కార్యక్రమాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. జాతర ఘట్టాలలో ప్రధానమైన షష్టి బోనంను బుధవారం సాయంత్రం 4 గంటలకు అయ్యగా





ర్ల ఇంటి నుండి ఆలయానికి తీసుకురానున్నట్లు ఆలయ వర్గాలు తెలిపారు. బోనం ప్రారంభించే ముందు సంప్రదాయ పూజలు, మంగళవాద్యాలు, మహిళల పల్లకీ సేవలు, దేవతలకు ప్రత్యేక నైవేద్యాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భక్తుల సమిష్టిగా పాల్గొనడం అత్యంత ప్రాముఖ్యమైందని పేర్కొంటూ, సకాలంలో అందరూ ఆలయ ప్రాంగణానికి చేరుకోవాలని ఆలయ చైర్మన్ కోలుగూరి రాజేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. జాతర సంబరాలను భక్తులు కుటుంబ సమేతంగా ప్రత్యక్షంగా దర్శించుకోవాలని ఆయన సూచించారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్టు కమిటీ సభ్యులు తెలిపారు. జాతర సందర్భంగా ప్రత్యేక దర్శనం, అన్నసమర్పణ కార్యక్రమాలు కూడా ఉండనున్నాయి. పరకాల పరిసర ప్రాంతాల భక్తులు పెద్దఎత్తున పాల్గొని శ్రీ కుంకుమేశ్వర స్వామి కటాక్షం పొందాలని ఆలయ కమిటీ కోరింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు డాక్టర్ సరోజన, కందుకూరి శ్రీధర్, తోట రవి, గోవింద సంధ్య ,ప్రజాపత్ సవలారం, గౌరీశెట్టి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# హబ్సిగూడా లో విషాదం



- మార్కులు తక్కువ వచ్చాయని తల్లిదండ్రుల మందలింపు
- పదవ తరగతి విద్యార్థిని ఆత్మహత్య

**జయభేరి, హైదరాబాద్:**

హబ్సిగూడలో ఒక యువతి బిల్డింగ్ పై నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. హబ్సీగూడ వీధి 1 జ్యోతి ఎమరాల్డ్ అపార్ట్ మెంట్ లో వుంటున్న సుకుమార్ రెడ్డి కూతురు సిరి వైష్ణవి హబ్సిగూడా లోని శ్రీ చైతన్య స్కూల్ లో పదవ తరగతి చదువుతోంది. మార్కులు తక్కువవస్తున్నాయి అని తల్లిదండ్రులు మందలించచారు. దాంతో వైష్ణవి మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుంది. తాను వుంటున్న ఆపార్ట్ మెంట్ పై నుంచి దూకి చనిపోయింది. ఉస్మానియా యూవిర్సిటీ పోలీసులు విద్యార్థిని మృతదేహాని గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను రద్దు చేయాలి

- ఆర్జీ3 ఓసీ1 లో జేఏసీగా నిరసలు
- బుధవారం కలెక్టరేట్, సింగరేణి జియం కార్యాలయాలలో నిరసనలో పాల్గొనండి
- ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్




**జయభేరి, కమాన్ పూర్ నవంబర్ 25.**

కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మార్చడానికి నిరసిస్తూ ఆర్జి 3 ఓసి 1 సైట్ ఆఫీస్ లో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ అధ్యక్షతన ఏఐటియుసి, టీబీజీకేఎస్, సిఐటియు కార్మిక సంఘాలు నాయకులు జేఏసీగా ఉద్యోగులతో నల్ల జెండాలు ప్రదర్శించి నాలుగు లేబర్ కోడుల పత్రాలను కాల్చి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు. కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం వెంటనే కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను రద్దు చేయాలని గని మేనేజర్ రావుల పాపయ్యకు ఉద్యోగులతో కలిసి మెమొరాండం సమర్పించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు ప్రవీణ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సలీం, రామచంద్రావు నాగరాజు, రమేష్, రాజన్న, ఏఐటియూసి నాయకులు డిటి రావు, మల్లేష్ యాదవ్, టీబీజీకేఎస్ నాయకులు నాగేల్లి సాంబయ్య, పింగిలి సంపత్ రెడ్డి, అల్లం తిరుపతి, సిఐటియు నాయకులు గని ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గంజాయి రవాణాపై కట్టుదిట్టమైన చర్య

- 20.860 కిలోల గంజాయి స్వాధీనం
- కేసు వివరాలు వెల్లడించిన నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీనివాసరావు

**జయభేరి, శ్రీకాకుళం:**




నరసన్నపేట మండలం మడపం టోల్ప్లాజా వద్ద మంగళవారం నరసన్నపేట పోలీసులు వాహనాలు తనిఖీలు సమయంలో నిందితుడు షేక్ రియాజ్ అహ్మద్ (మండి మొహల్లా, మైసూర్) గంజాయి రవాణా చేస్తుండగా ఎస్సై నరసన్నపేట వారి బృందం అదుపులోకి తీసుకున్నారు.నిందితుడు ఒడిశా బరంపురం ప్రాంతం నుండి 20 కేజీలకు పైగా గంజాయి ఒక లక్ష రూపాయలకు కొనుగోలు చేసి,కర్ణాటకలోని హుబ్బాళి ప్రాంతానికి విక్రయించడానికి తీసుకువెళ్తుండగా పట్టుబడ్డాడు. కేసు నమోదు అనంతరం మొత్తం 20.860 కిలోల గంజాయి, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. జాతీయ రహదారి పై వాహనాలు తనిఖీలు భాగంగా పోలీసుల వేగవంతమైన చర్యతో గంజాయి అక్రమ రవాణాను అరికట్టే చర్యలు చేపట్టడం జరుగుతుంది అని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పేర్కొన్నారు. అక్రమ గంజాయి పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్సై పోలీసు సిబ్బందిని అభినందించారు.



# చిన్ననాటి సన్నివేశాల చిత్రీకరణ?

దేశవ్యాప్తంగా ఉన్న సినీప్రియులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా 'వారణాసి'. 'ఆర్ఆర్ఆర్' తర్వాత రాజమౌళి నుంచి వస్తున్న సినిమా కావడం, అగ్ర హీరో మహేశ్‌బాబు ఇందులో కథానాయకుడు కావడం.. ఈ రెండు కారణాలు.. సినిమాపై అంచనాలను గ్లోబ్ అంతా అలుముకునేలా చేశాయి. 2027 సమ్మర్‌కు సినిమాను విడుదల చేయనున్నట్లు దర్శకుడు రాజమౌళి ఇటీవల జరిగిన గ్లోబ్ ట్రాటర్ కార్యక్రమంలో వెల్లడించారు. దానికి తగ్గట్టే షూటింగ్‌ను శరవేగంగా జరుపుతున్నారాయన. ప్రసుతం మహేశ్‌బాబు చిన్ననాటి సీన్స్ తెరకెక్కిస్తున్నట్టు సమాచారం. ఈ చైల్డ్‌హుడ్ సీన్స్ సినిమాలో కీలకంగా ఉంటాయట. సాధారణంగా తన సినిమాల్లో నిమిషం నిడివి ఉండే సన్నివేశాలను కూడా జాగ్రత్తగా చెక్కుతారు కాబట్టే రాజమౌళిని అంతా జక్కన్న అంటారు. ప్రస్తుతం తీస్తున్న ఈ చిన్నప్పటి సీన్స్‌ను కూడా పకడ్బందీగా తీర్చిదిద్దుతున్నారట రాజమౌళి. ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా కనిపించనున్నారు. ఇందులో హనుమంతుడి పాత్ర కీలకమని, ఆ పాత్రను మాధవన్ పోషించనున్నాడని కూడా వార్తలొస్తున్నాయి. నిజానిజాలు తెలియాల్సివుంది. కె.ఎల్.నారాయణ, ఎస్.ఎస్.కార్తికేయ కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: ఎం.ఎం.కీరవాణి.


# పాటతో వచ్చిన రూమర్స్!



హీరో రామ్ తన తాజా చిత్రం 'ఆంధ్రకింగ్ తాలూకా' ప్రమోషన్‌లో బిజీగా ఉన్నారు. ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకురానుందీ చిత్రం. ఈ సినిమాలో కథానాయికగా నటిస్తున్న భాగ్యశ్రీ బోర్సేతో రామ్ ప్రేమలో ఉన్నారని గత కొంతకాలంగా వార్తలొస్తున్నాయి. వీటిపై భాగ్యశ్రీ ఇప్పటికే స్పష్టతనిచ్చింది. తమ మధ్య ఎలాంటి రిలేషన్‌షిప్ లేదని, ఇద్దరం మంచి స్నేహితులమని తెలిపింది. తాజా ఇంటర్వ్యూలో రామ్ కూడా ఈ రూమర్స్‌పై స్పందించారు. ఈ సినిమా కోసం తానొక ప్రేమగీతాన్ని రాశానని, అప్పటి నుంచే రూమర్స్ మొదలయ్యాయని చెప్పారు. 'ప్రేమలో ఉన్నారు కాబట్టే చక్కటి భావాలతో ఈ పాట రాశారు. లేకపోతే అంత గొప్పగా పాట రాయలేరు' అని చాలా మంది అడుగుతున్నారు. అసలు విషయం ఏమిటంటే..నేనీ పాట రాసే సమయానికి కథానాయికను ఎంపిక చేయలేదు. దర్శకుడు చెప్పిన సందర్భానుసారం పాట రాశాను' అని రామ్ అన్నారు. దీంతో ఆయన డేటింగ్ రూమర్స్‌కు ఫుల్‌స్టాప్ పెట్టినట్లయింది. మహేష్‌బాబు పి దర్శకత్వంలో రూపొందుతున్న 'ఆంధ్రకింగ్ తాలూకా' చిత్రంలో సినీ హీరో అభిమాని పాత్రలో రామ్ కనిపించనున్నారు.

# సస్పెన్స్ థ్రిల్లర్ మిస్టీరియస్..

రోహిత్, మేఘన రాజ్‌పుత్ జంటగా నటిస్తున్న చిత్రం 'మిస్టీరియస్'. మహి కోమటిరెడ్డి దర్శకుడు. జయ్ వల్లందాస్ నిర్మాత. సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్న ఈ సినిమా డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ ..వినూత్న కథాంశంతో తెరకెక్కించిన చిత్రమిదని, ఓ రహస్యాన్ని ఛేదించే క్రమంలో ఎదురయ్యే సంఘటనలు ఉత్కంఠను పంచుతాయని అన్నారు. అభిద్ భూషణ్, రియా కపూర్, బాలరాజ్ వాడి, శ్రీనివాస్ భోగిరెడ్డి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి పాటలు, సంగీతం: ఎమ్ఎల్ రాజా, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: మహి కోమటి రెడ్డి.



# భర్తపై గృహ హింస కేసు పెట్టిన బాలీవుడ్ నటి



బాలీవుడ్ నటి సెలీనా జైట్లీ తన భర్త పీటర్ హాగ్‌పై గృహ హింస కేసు పెట్టారు. అతని వల్ల తన ఆదాయాన్ని కోల్పోయానని, ఇందుకు గానూ రూ. 50 కోట్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముంబై కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా భర్త పీటర్‌పై సెలీనా సంచలన ఆరోపణలు చేశారు. తనను శారీరకంగా, లైంగికంగా వేధించాడని ఆరోపించారు. తన మాటలతో వేధించాడని ఆవేదన వ్యక్తం చేశారు. తన పట్ల, పిల్లల పట్ల బాధ్యతగా ఉండటం లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. అతడి వేధింపులు తాళలేక తాను ఆస్ట్రియా నుంచి పారిపోయి భారత్‌కు రావాల్సి వచ్చిందని వివరించారు. ఆమె పిటిషన్‌పై స్పందించిన కోర్టు పీటర్ హాగ్‌కునోటీసులు జారీ చేసింది. కాగా, ఆస్ట్రియాకు చెందిన వ్యాపారవేత్త అయిన పీటర్ హాగ్‌ను సెలీనా 2011లో వివాహం చేసుకున్నారు. వారికి ముగ్గురు పిల్లలు విన్స్టన్, విరాజ్, ఆర్థర్ ఉన్నారు.

# 50కోట్ల వాచ్ కలెక్షన్?






తమిళ అగ్రహీరో ధనుష్ చూడ్డానికి సింపుల్‌గా ఉంటారు. బయట ఎక్కువగా తెల్లపంచె, కాటన్ షర్ట్‌లోనే కనిపిస్తుంటారాయన. ఇంత సాదాసీదాగా కనిపించే ఆయన ఆహార్యం వెనుక అంతా షాకయ్యే నిజం ఒకటుంది. ఆ వివరాల్లోకెళ్తే.. ఇటీవల ధనుష్ ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఆ ఇంటర్వ్యూ చేస్తున్న జర్నలిస్ట్.. ధనుష్ చేతికున్న వాచ్‌ని చూసి షాకయ్యాడు. ఎందుకంటే దాని విలువ అక్షరాలా రెండుకోట్ల యాభై లక్షలు. ఈ విషయాన్నే ధనుష్‌ని అడేశాడు ఆ జర్నలిస్ట్. దానికి ధనుష్ నవ్వి ఊరుకున్నారు తప్ప ఖండించలేదు. సింపుల్‌గా కనిపించే ధనుష్.. అంత ఖరీదైన వాచ్‌ని ధరించడం ఇప్పుడు కోలీవుడ్ మీడియాలో చర్చనీయాంశమైంది. ఈ విషయంపై ధనుష్ అంతరంగికుల్ని ప్రశ్నిస్తే షాకయ్యే నిజాలు బయటకొచ్చాయి. ధనుష్ దగ్గర వాచ్‌లకు సంబంధించి పెద్ద కలెక్షనే ఉందట.

వాటి చిట్టా వింటే సామాన్యుల కళ్లు బైర్లు కమ్మడం ఖాయమట. సాధారణంగా ఎవరిదగ్గరైనా ఒకట్రెండు వాచ్‌లు ఉంటాయి. కానీ ధనుష్ ఇంట్లో ఓ చిన్నసైజు వాచ్ షాపే ఉందట. వాటి ఖరీదు దాదాపు 50 నుంచి 60కోట్ల వరకూ ఉండొచ్చని అంచనా. రిచార్డ్ మిల్లె, పటేక్ ఫిలిప్ ఇలాంటి అత్యంత ఖరీదైన బ్రాండ్ వాచీలు ధనుష్ బీరువాలో ఉన్నాయట. ఆయన ప్రతిరోజూ ధరించే ఒక్క వాచీతో ఓ చిన్న సినిమా తీసేయొచ్చని ఇన్‌సైడ్ టాక్.

ఈ వాచీల విషయంలో ధనుష్‌కు ఓ ఎమోషనల్ ఫ్లాష్‌బ్యాక్ కూడా ఉంది. దాని గురించి ఆయనే చెబుతూ 'నాకు వాచీలంటే ఇష్టం. దాన్ని గుర్తించే చిన్నప్పుడు మా అమ్మ ప్రేమతో ఓ వాచీని కొనిచ్చింది. అది బ్యాటరీతో పనిచేసే ప్లాస్టిక్ వాచీ. దానికి లైట్లుండేవి. అవి వెలుగుతుంటే నాకు భలే సంబరంగా ఉండేది. ఇప్పుడు నాదగ్గర కోట్ల విలువైన బ్రాండెడ్ వాచీలున్నాయి. కానీ వాటన్నింటికంటే నాకు అమ్మ ప్రేమతో కొనిచ్చిన ఆ ప్లాస్టిక్ వాచీనే విలువైనది. అందుకే నేటికీ దాన్ని భద్రంగా దాచుకున్నా.' అని తెలిపారు ధనుష్.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**